యన్నా. మేమిద్దరం ఆవేళ ఎంతో సంతోషంగా కాలం గడిపాము. దైవఘటన చూశారా ఏలా పరిణమించిందో—ఒక స్నేహితుని సిఫార్సువల్ల మా శేఖరం సబురిజిస్ట్రారుకూడా అయ్యాడు. నెలకు ఎనభై రుపాయల జీతం. హాయిగా జీవితశకటం ఆనంద నాకలో ప్రయాణం సాగిస్తుంది.

♦ ♦ ♦

ఏలా తెలసిందో— అరుమాసాల్కి మానాన్నగారు, మాఅమ్మ మాయింటికొచ్చారు. కష్టసుఖాలన్నీ చెప్పారు. ఎంతో ఏడ్చాం—మొత్తుకున్నాం అని. వాళ్లమాటలు మాత్రం నన్నేం తృప్తిపర్చలే— మానాన్నగారు యిలా అడిగారు.

"అమ్మా! నీవుచేసిన పని... సమంజసంగా ఉందా?"

"ఏం ఎందుకులేదూ—నాజీవితాన్ని అధోగతిపాలు చేయనిడానికి నామనసారా ముందు ప్రేమించినదాన్ని అన్యాయం చేయడాన్కి ముసవి ముక్కుతో కాపరం చేయించడాన్కి తలపెట్టారు. ఆలాంటప్పుడు న్యాయదృష్టిలో చూస్తే—ప్రేమించినదాన్ని విడవడం మహాపాపం. సంఘాచారం అంటూ ముసలివానిచేతులో పడ్డం నరకకూపం తెలసిందా? నాశీలాన్కి కళంకం రాకుండా నామనోనాథుని దరికి జేరుకున్నా యిది సమంజసం కాదని ఎవరంటారూ...?

"............."

"అంతా విచిత్రఘటన..." అంది మాయమ్మ.


# శక్తిమయా

శక్తి ♦ పటుత్వం ♦ ఉత్సాహం ♦

ఇస్తుంది

అన్ని మందులషాపుల్లో దొరుకుతుంది.

## సూరజ్ ఫార్మసీ,

1/90, తిరువత్తియూరు హైరోడ్డు,

చాకలపేట, మద్రాసు.


# పతిత

శ్రీ నందూరి ఈశ్వరం

రాజ్యలక్ష్మి నవనవోన్మేషమైన నూత్న యౌవనంలో వికసించే తొలివలపు మొగ్గల పరిమళం చిందే హృదయంతో చూపరుల కన్నులకు మిరుమిట్లు గొలిపేటంతటి యసమాన సౌందర్య చిహ్నాలతో యుక్త వయస్కురాలైంది. తండ్రి చిన్నతనంలోనే చనిపోవటం వల్ల తల్లీ తానూ పినతండ్రియైన మాధవ శర్మ పోషణలో ఉంటున్నారు. శర్మ పేదవాడైనా ఏ లోపమూ కలుగనీయకుండా పెంచి పెద్దదాన్ని చేసాడు లక్ష్మిని. లక్ష్మి ఎలిమెంటరీ స్కూలులో కొంతవరకూ చదివి మానేసింది.

ఆమెకిప్పుడు పెళ్లీడు వచ్చింది. అప్పుడే ఇరుగు పొరుగు అమ్మలక్కలు నీలాటి రేవుదగ్గిర రాజ్యలక్ష్మి వివాహాన్ని గురించి బుగ్గలమీద వ్రేళ్లుపెట్టుకుని యోచించటం మొదలు పెట్టారు. ఆమెకు వివాహం చేసి తన బాధ్యతను తీర్చుకోవాలని వరాన్వేషణం మొదలు పెట్టాడు శర్మ.

తిరిగి తిరిగి విసిగివేసారి ఒక సంబంధం తెచ్చాడు. వరునికి రెండెకరాల మాగాని ఉన్నదనీ చదువులేకపోయినప్పటికీ మహా తెలివిగలవాడనీ మంచి ప్రవర్తన గలవాడనీ రాజ్యం తల్లి పిచ్చమ్మకు నచ్చజెప్పాడు. పిచ్చమ్మ తన అంగీకారాన్ని తెలిపింది.

వరుడు వెంకన్న పురోహిత సహితంగా పెళ్ళి చూపులకు వచ్చాడు. చేతనైనంతగా కూతుర్ని అలంకరించింది పిచ్చమ్మ. వరునిముందు పులిముందు లేడి పిల్లలా నిలుచున్న రాజ్యం క్రీగంటితో వెంకన్నను చూచింది. అసహ్యంవేసి తలదించుకున్నది.

వచ్చినవారు సంబంధం అంగీకరించి ముహూర్తం పెట్టుకుందా మన్నారు. శర్మకు తలమీది కొండంత బరువు దిగిపోయినట్లయింది. మాఘ శుద్ధ పంచమికి లగ్నం నిశ్చయం చేసారు. తాంబూలం పుచ్చుకొని వెళ్ళిపోయారు వర పురోహితులు.

ఈసంగతి తెలిసిన రాజ్యం కన్నీరు మున్నీరుగా విలపించింది. చెప్పలేక చెప్పలేక గత్యంతరంలేక తల్లితో "నాకు పెళ్లివద్దు" అన్నది. "ఎందువల్లనమ్మా?" అని అడిగింది తల్లి.

"నాకు...ఆయబ్బాయి... ఇష్టంలేదు." అని చెప్పింది రాజ్యం జంకుతూ. పిచ్చమ్మ పిచ్చమ్మ! అంటే అంటనట్లు ఈవిషయాన్ని మరిదితో చెప్పింది.

శర్మ చాలా విచారించాడు. అతని సనాతన సాంప్రదాయ భ్రమకు అసలు పెళ్లిచూపులే విరుద్ధం! ఏదో తండ్రిలేని పిల్లకదాయని వివాహానికి పూర్వమే వరుణ్ణి చూపించాడు. నచ్చకపోతే తనేం జేస్తాడు? దానికర్మ!

మాఘ పంచమి. సమీపిస్తోంది. రాజ్యం కృశిస్తోంది. ఆమె లేతహృదయంలో అంతకంతకూ ప్రచండమైన తుఫాను రేగుతోంది. ఏంచేస్తుంది. ఏదెయ్యమూ దేవరా వేదికలమీద గొంతు చించుకొని ఉపన్యసించే ఏసంఘ సంస్కర్తా తన కిష్టంలేని ఈవివాహం తప్పించలేరు గదా!

ముహూర్తం సమీపించింది. పెళ్ళివారు తరలి వచ్చారు. వధ్యస్థానానికి నడిచే గోవులా వివాహవేదిపై ప్రవేశింప జేయబడింది రాజ్యం.

వెంకన్న భార్య కాపురానికివచ్చి ఆరునెలలైంది. దరిద్రునికి ధననిక్షేపం దొరికినట్లు మురిసిపోయేవాడు వెంకన్న. అత్తగారు లేని సంసారం కావటం వల్ల పోరు వదలిపోయినా ఇంటెడు చాకిరీ నెత్తిన పడింది రాజ్యలక్ష్మికి. రోగిష్టియైన వెంకన్న తండ్రి శీతన్నకు ఉపచారం చేయటానికి ఆమె కొంచెం అసహ్యించుకోనేది.

విశ్రాంతి హీనమైన వాతావరణంలో ప్రేమహీనమైన వైవాహిక జీవితంలో వివేక హీనమైన భర్త మూఢత్వంలో బ్రతుకంతా ఏహ్యంగాను నరకంగాను గోచరించింది రాజ్యానికి. అనుకూలమైన ఈ పరిస్థితుల్లో ఆమె హృదయంలోని సామాజిక విప్లవ సిద్ధాంత బీజాలు మొలకలెత్తినాయి.

"రమేశం" అనే యువకుని ఆమె ప్రేమించింది. రమేశ్ విద్యావంతుడు! బుద్ధివంతుడు! అతనికి తన ప్రేమ తెలియజేయటం ఎలా? ఆగ్రామానికి చిరపరిచితురాలైన కామదూతిక "పద్ది" సహాయంతో తన యత్నాన్ని నెరవేర్చుకో గలిగింది.

రమేశ్ ఆమె దురవస్థకు విచారించినా దగ్ధసాదృశ్యమైన ఆమె జీవితంతో సానుభూతి కలిగినా ప్రయత్న పూర్వకంగా నిగ్రహించుకో గలిగాడు గాని తనకొరకై రాజ్యం పొందే ఆవేదనా దుఃఖమూ గుర్తించిన ఆనిగ్రహం సడలిపోయింది.

సంఘం వేయినోళ్ళతో రాజ్యలక్ష్మి రమేశుల ప్రణయ గాథకు అఖిలభారత సమస్యా ప్రాముఖ్యమిచ్చి పెద్దపెద్ద విమర్శనలు చేసి పరోక్షంగా దూషణలు కురిపిస్తుంది. రాజ్యం "పతిత" అని నిర్ణయించింది.

ఆమె ఏకారణంవల్ల "పతిత" యైందో సంఘానికి తెలియదు. తెలుసుకోవలసిన అవసరంలేదు! ఆమె జీవితం యౌవనం హృదయం అన్నీ యెల్లా భగ్నమై దగ్ధమై పోయినాయో గుర్తించుకో నక్కరలేదు. ఆమె "పతిత" అంతే.


## చేతిపనుల వర్తక రహస్య బోధిని

సబ్బులు, సెంటులు, పరిమళతైలములు, బాణసంచ, అత్తరు, పన్నీరు, పిప్పరమెంటు, మందులు మొదలగునవి సులభముగా తయారుచేయు పరిశ్రమలు 500 గలవు. ధర 1 రూపాయి, పోస్టుఖర్చులు 5 అణాలు.

### కొక్కోకము

స్త్రీ పురుష రహస్యములు 64 చిత్రపటములతో 302 పేజీలుగల పెద్ద పుస్తకము. ధర రు 1-0-0. పోస్టుఖర్చు రు. 0-5-0 లు. ఇందులో స్త్రీపురుష శృంగార రహస్యములు, శయ్యాగృహ మర్మములు గలవు.

### దాంపత్య మర్మములు

పడకటి ముచ్చటలు, రతి సంబంధమయిన అనేక మర్మవిషయము లిందు గలవు. 9 పటములతో 102 పేజీలు గల పెద్దపుస్తకము. ధర రు. 0-8-0. పోస్టుఖర్చులు 0-5-0. కొక్కోకము, దాంపత్యమర్మములు ఒకేదఫా రెండుకొనిన పోస్టుఖర్చులతో రు. 1-12-0.

మహారాజ పుస్తకశాల

అరుణాచలమొదలి వీధి, 18 బీటు, మద్రాసు.